# పెద్దపల్లిని అద్దంలా తీర్చిదిద్దుతా

- కాంగ్రెస్ హయాంలో అస్తవ్యస్తం
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- పట్టణంలో ముమ్మర ప్రచారం
- ముస్లింల వద్దకు వెళ్లి ఓట్ల అభ్యర్థన



ప్రచారంలో భాగంగా పెద్దపల్లిలోని బాబాయ్ హోటల్‌లో చాయ్ పోస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, నవంబర్ 24: 'తనకు రెండుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే పెద్దపల్లికి విరివిగా నిధులు తెచ్చి అభివృద్ధి చేసిన..మళ్లీ గెలిపిస్తే అద్దంలా తీర్చిదిద్దుతా..' అని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పెద్ద మసీద్ ఏరియా నుంచి అమర్ రోడ్డులో పెద్దపల్లి నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి, రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. దుకాణాలు, ఇండ్లకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో పెద్దపల్లి అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. తొమ్మిదిన్నరేండ్లలో చేసిన అభివృద్ధి కండ్ల ముందరే కనిపిస్తున్నదని చెప్పారు. అలాగే ఎమ్మెల్యే తనయుడు దాసరి ప్రశాంత్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో పలు వార్డుల్లో ప్రచారం చేశారు. మన సారూ గెలిస్తేనే అభివృద్ధి అని, లేకుంటే అధోగతేనని హెచ్చరించారు. అలాగే 25, 26,30, 35 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు సీ సత్యనారాయణరెడ్డి, వేముల రామ్మూర్తి, మొబిన్, పెద్దపల్లి ఏఎంసీ చైర్మన్ జడల సురేందర్, ఖలీల్, మున్న, జానీ, రఫీ ఉల్లాఖాన్, సాబీర్, రఫ్, కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, దేవనంది రమాదేవి, పట్టణాధ్యాక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ నేతలు చొప్పరి వంశీ, వాసు, వెన్నం రవి, కుక్క కనకరాజు, పురుషోత్తం, కుక్క సతీశ్, పేర్క బానేష్, కుక్క రాజమల్లు, కుక్క జ్యోతి, కుక్కు రాజేశ్వరి, ప్రశాంత్, కుక్క సునీత, మానస, కొమురమ్మ, కుక్క విక్రమ్, శివ విజ్ఞాన్, కుక్క ప్రణయ్, కుక్క అభినవ్, సుమంత్, మహంకాలి సిద్ధూ, సయ్యద్ సోహెల్, దేవనంది సాగర్, సూరజ్, రాజేశం, రోషిణి, కల్యాణి, లలిత, రమేశ్, సాయిరాజ్, భాగ్య, రోమరిత్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### బాబాయ్..నీ చాయ్ మస్తు ఫేమస్..

బాబాయ్ బాగున్నావా.. బాబాయ్ చాయ్ అంటే మస్తు ఫేమస్ అనే టాక్ ఉన్నది. కట్టలబొగ్గుల మీద చాయ్ చేస్తవని, రుచి బాగుంటుంది. రెండుసార్లు నాకు ఓటు వేస్తే అభివృద్ధి చేసి చూపిన.. అమర్‌నగర్ నుంచి మసీద్ దాక రెండు వరసల తారు రోడ్డు పనులు సాగుతున్నయ్. వ్యాపారాలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు వేయిసున్న. ఈసారి కూడా మీ ఓటు కారుకే వేయాలని చాయ్ చేసి, ఓటు అభ్యర్థించారు పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి.



కార్మికులకు స్వాగతం పలుకుతున్న పుట్ట మధూకర్

# బీసీ బిడ్డను అసెంబ్లీకి పంపండి

- కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించండి
- కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మి మోసపోకండి
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- రామయ్యపల్లి, రాజాపూర్, ఆదివారంపేటలో ప్రచారం

రామగిరి నవంబర్ 24 : బలహీనవర్గాల బిడ్డను..ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే ఐదేండ్లు సేవలందిస్తా.'అంటూ మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఓటర్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం రామగిరి మండలం రామయ్యపల్లి, రాజాపూర్, ఆదివారంపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి మీ అందరి ఆశీస్సులతో ఈ స్థాయికి ఎదిగి మీ తమ్ముడిలా అన్నలా కొడుకులా పనిచేస్తుంటే అబద్దాలు అసత్య ప్రచారాలతో దూరం చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీ సమస్యలను నా సమస్యలుగా భావించి ఎమ్మెల్యేగా ఓడిపోయినా ప్రజలకు సేవలు అందించానే తప్ప ఎలాంటి తప్పు చేయలేదన్నారు. రామయ్యపల్లికి చెందిన వ్యక్తి గరీబు బిడ్డను గౌరవంగా బతకాలని ఈ మండల ఎంపీపీని చేస్తే కాంగ్రెస్ అభ్యర్థి వంచనచేరి తనపై బురద జల్లడం బాధాకరమన్నారు. తనపై సత్యదూరపు ఆరోపణలు చేస్తున్నారని ఆక్షేపించారు. సదరు ప్రజాప్రతినిధి చెక్కులపై సంతకాలు పెట్టి దివ్యాంగుడి భూమి లాక్కున్నారని, తన వద్ద ఆధారాలు ఉన్నాయని వివరించారు. ఓడేడ్ సర్పంచ్ మీనాజీపేటకు పోయి అక్కడి మాజీ జడ్పీటీసీపై దాడి చేసి ఆ ఘటనలో తనను బాధ్యుడిని చేసి కేసు పెట్టారని అంతేకాకుండా సదరు సర్పంచ్ ఒరే పుట్ట మధూ నీ అంతుచూస్తా.. అంటూ బెదిరింపులకు దిగుతున్నాడన్నారు. మాజీ నక్సల్స్, రౌడీషీటర్లను తనపై ఉసిగొల్పుతూ అంతం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అరోపించారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ అభ్యర్థిని నిలదీయాలని ప్రజలను కోరారు. ఎన్నికలు వస్తే పైసలు, గడియారాలు, చీరెలు పంచి అధికారంలోకి రావచ్చనే ఆలోచన తప్ప ఓట్లు వేసిన ప్రజలకు సాయం చేయాలనే ఆలోచన కాంగ్రెస్ అభ్యర్థికి లేదన్నారు. అలాంటి నాయకుడికి ఓటుతో బుద్ధి చెప్పాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శారద, వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి భాస్కర్, సర్పంచ్‌లు పాశం ఓదేలు, మైదం కుమార్, ఎంపీటీసీ మెడగోని ఉమ రాజన్న, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కన్నూరి శ్రీశైలం పాల్గొన్నారు.

### కేసీఆర్ పాలనలోనే కార్మికులకు న్యాయం

సెంటనరీకాలనీ నుంచి మంథని వరకు సింగరేణి యువ కార్మికులు శుక్రవారం చేపట్టిన పాదయాత్రకు ఆర్జీ- 3 ఓసీపీ- 2 వద్ద మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వెలుగులు పంచే సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేసి ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. తన గెలుపు కోసం పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. సింగరేణి యువ కార్మికులను ఆదర్శంగా తీసుకుని యువకులు గొప్పగా ఆలోచన చేసి మంచి నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు.

# పారదర్శకంగా ర్యాండమైజేషన్ ప్రక్రియ

- పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్



కమీషనింగ్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి, నవంబర్24: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రిజర్వ్‌లో ఉన్న కంట్రోల్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేశామని పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి ర్యాండమైజేషన్ చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా రిజర్వ్ కంట్రోల్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా చేపట్టామని తెలిపారు. రామగుండం నియోజకవర్గానికి 67 కంట్రోల్ యూనిట్లు, మంథనికి 83, పెద్దపల్లికి 83 కంట్రోల్ యూనిట్లు కేటాయించామని వెల్లడించారు. ఇందుకు సంబంధించి హర్డ్, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, డీటీ షఫీ తదితరులు పాల్గొన్నారు.

### అప్రమత్తంగా కమీషనింగ్ పూర్తి చేయాలి

ఈవీఎంల కమీషనింగ్ ప్రక్రియను అప్రమత్తంగా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్ అధికారులకు సూచించారు. శుక్రవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఈవీఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, ఈవీఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. పెద్దపల్లి పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి 25 శాతం అదనంగా బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంగా వీవీ ప్యాట్లు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. పెద్దపల్లి అసెంబ్లీ పరిధిలో 735 బ్యాలెట్, 362 కంట్రోల్ యూనిట్లు, 406 వీవీప్యాట్లు కమీషనింగ్ చేయాలన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సీహెచ్ మధుమోహన్ ఉన్నారు.

# ఏవీఈఎస్ ఉద్యోగులకు పోలింగ్



పోలింగ్‌ను పరిశీలిస్తున్న ఆర్వో అరుణశ్రీ

జ్యోతినగర్, నవంబర్ 24: అబ్సెంట్ ఓటర్ ఎమర్జెన్సీ సర్వీస్(ఏవీఈఎస్) ఓటర్లు ఫారం 12 డీ దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు శుక్రవారం రామగుండం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోలింగ్ జరిగింది. మొదటి రోజున ఏడుగురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆర్వో అరుణశ్రీ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఫారం 12 దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు ఈ నెల 25, 26 తేదిలో ఎన్టీపీసీ ఈడీసీ ఆడిటోరియంలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### కుట్రలకు బలికావద్దు

వీర్నపల్లి, నవంబర్ 24: ప్రతిపక్షాల స్వార్థ ప్రయోజనాల కోసం చేస్తున్న ప్రజలు కుట్రలకు బలికావద్దని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు సూచించారు. శుక్రవారం వీర్నపల్లి మండలం రంగంపేటలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వారు కేటీఆర్‌ను గెలిపించాలని విజ్ఞప్తిచేశారు.

# బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ కార్పొరేటర్

- సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభలో చేరిక



చందర్‌తో కార్పొరేటర్ సుమలతా రాజు

గోదావరిఖని, నవంబర్ 24: రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ కార్పొరేటర్ నగునూరి సుమలతా రాజు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖనిలోని జరిగిన సీఎం కేసీఆర్ ఆశ్వీరాద సభలో వారు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఇక్కడ నగరపాలక మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు కౌశికహరి, గోపు ఐలయ్యాయాదవ్ తదితరులు ఉన్నారు.

# మా మద్దతు రామన్నకే..

సిరిసిల్ల రూరల్, నవంబర్ 24: మున్సిపల్ పరిధిలోని రగుడులో గౌడ సంఘం సభ్యులు, పెద్దూరులో బెడబుడిగ సంఘాల సభ్యులు సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణికి తీర్మాన పత్రాలు అందజేశారు. మంత్రి కేటీఆర్‌కు మద్దతు తెలుపడంతో ఆయా సంఘాల నాయకులకు బీఆర్ఎస్ శ్రేణులు అభినందించారు.

# 26న జగిత్యాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



సీఎం సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ, జడ్పీ చైర్‌పర్సన్ వసంత

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 24: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జగిత్యాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ రాబోతున్నారు. నియోజకవర్గ కేంద్రం జగిత్యాలలోని గీత విద్యాలయం మైదానంలో సభ నిర్వహించనుండగా, ఏర్పాట్లను ఎమ్మెల్సీ, జగిత్యాల అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి ఎల్ రమణ, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత శుక్రవారం పరిశీలించారు. ఇక్కడ బీఆర్ఎస్ జగిత్యాల రూరల్ మండలాధ్యక్షుడు బాలముకుందం, ప్యాక్స్ చైర్మన్లు మహిపాల్‌రెడ్డి, సందీప్‌రావు, నాయకులు దావ సురేష్, నక్కల రవిందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, రాంమోహన్‌రావు, ఆసీఫ్, శరత్, ఉత్తమ్, సుమన్‌రావు ఉన్నారు.